# రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ తడాఖా చూపిద్దాం

- కెసిఆర్ నాయకత్వం లో బి ఆర్ ఎస్ ప్రభుత్వం నెంబర్ వన్ పరిపాలన ప్రజలకు అందించింది
- కాంగ్రెస్ ఆరు గ్యారంటీ లు ఎక్కడికి పోయినవో తెలవదు
- అందరం సమిష్టి కృషి చేసి కాంగ్రెస్, భాజపా పార్టీ లను ఓడగొట్టి మల్కాజ్గిరి గడ్డపైన బి ఆర్ ఎస్ జెండా ఎగరేద్దాం
- బి ఆర్ ఎస్ పార్టీ సన్నాహాక సమావేశం లో ఎమ్మెల్యే చామకూర. మల్లారెడ్డి







మేడిపల్లి వుదయం ప్రతినిధి ఏప్రిల్ 22: మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశం లో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే మల్లారెడ్డి,ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 24న జరిగే మల్కాజ్గిరి ఎం.పి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొనబోతున్నందున ఈ నామినేషన్ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ...మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ నాయకత్వం లోని బీఆర్ఎస్ ప్రభుత్వం నెంబర్ వన్ పరిపాలన అందించారన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అన్నారు అవి ఎక్కడికిపోయినాయో తెలవదుని ఏద్దేవా చేశారు.. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మన బీఆర్ఎస్ పార్టీ తడాఖా చూపిద్దామని,మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులే ఉన్నారని కాబట్టి అందరం సమిష్టిగా కలిసి కాంగ్రెస్,బిజెపి పార్టీని ఓడగొట్టి బంపర్ మెజారిటీ తో గులాబీ జెండా ఎగరేద్దామని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. మేడ్చల్ మల్కాజ్గిరి బీ ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాట్లాడుతూ.... అమలు కానీ ఆరు గ్యారెంటీలు ఇచ్చి ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తుందన్నారు.మహిళలయువతకు స్కూటీ ఇస్తా అన్నారు అవి ఎక్కడికిపోయినావ్ ఎవరికీ తెలియదు. రైతు బందుకు రాంరాం, కళ్యాణలక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని మోసం చేశారు. కొడంగల్ లో తన్నితే మల్కాజ్గిరి కి వచ్చి ఎంపీ అయ్యిండు మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.... కొడంగల్ లో తన్నితే మల్కాజ్ గిరి వచ్చి ఎంపీ అయ్యిండు మన మల్కాజ్గిరి ప్రజలకు కొరకు ఒక్క సారైనా పార్లమెంట్లో గోంతెత్తాడా అని ప్రశ్నించారు....మళ్ళీ ఈ సారి కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ఎక్కడి నుంచో వచ్చి మల్కాజిగిరిలో పోటీ చేస్తున్నారు వారికి కర్రు కాల్చి వాత పెట్టాలని మల్కాజిగిరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీజేపి అభ్యర్థి ఈటెల రాజేందర్ హుజురాబాద్, గజ్వేల్ లో తరిమితే మల్కాజిగిరిలో వచ్చి పడ్డడు. హుజురాబాద్ గజ్వేల్ లో చెల్లిని రూపాయి మల్కాజిగిరిలో చెల్లుతుందా.. నేను ఇక్కడే మీ మధ్యనే ఉంటా నన్ను ఒక్కసారి ఆశీర్వదించండని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్లు, వైస్ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, మున్సిపల్ వైస్ చైర్మన్లు, జడ్పిటిసిలు, ఒపీపీలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, ఉ ద్యమకారులు,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్నర్ మీటింగ్....

- మచ్చలేని నాయకుని ప్రతిపక్షాలు విమర్శించే అవకాశం లేదు...
- పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి
- కాంగ్రెస్ వచ్చింది కరువును తెచ్చింది...
- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్
- బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డిని భారీ మెజారితో గెలిపించాలి...
- ఎమ్మెల్సీ ఎల్ రమణ
- రాముని పేరు చెప్పి ఓట్లు అడిగే పరిస్థితి బిజెపి...
- జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంత సురేష్



జగిత్యాల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సారంగాపూర్ మండలం పెంబెట్ల కోనాపూర్ గ్రామాల్లో కార్నర్ మీటింగ్ నిర్వహించారు ఈ మీటింగ్ లో భారత రాష్ట్ర సమితి పార్టీ పార్లమెంటు అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఎమ్మెల్సీ ఎల్ రమణ జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంత సురేష్ మాజీమంత్రి రాజేశం గౌడ్ ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతానికి కొత్త కావచ్చు కానీ తాను రాజకీయాల్లో పాత వ్యక్తి నేనని ప్రజా సేవకు నాకు కొత్త కాదన్నారు చిన్న స్థాయి నుండి వచ్చిన నేను 4 సార్లు ఎమ్మెల్యే గా గెలిచి అవకాశం ప్రజలు కల్పించారనీ ఒక్కసారి ఎంపి గా గెలిపిస్తే డిల్లిలో కూర్చొనే వ్యక్తిని కాదనీ ప్రజల మధ్య ఉండి సేవ చేస్తానన్నారు తనను గెలిస్తే అన్ని ప్రాంతాలను సమానంగా చూస్తానని ఎటువంటి మచ్చలేని నాయకుణ్ణి ప్రతి పక్షాలు విమర్శించే అవకాశం కూడా ఇవ్వలేదన్నారు బిజెపి కాంగ్రెస్ అభ్యర్థులకు ఒళ్ళంతా మచ్చనే ఉందన్నారు కెసిఆర్ హయాంలో దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి సంక్షేమం పథకాలను తన నియోజకవర్గంలో అందజేశానన్నారు ప్రజల్ని మోసం చేసి దొంగ హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డది కానీ ఇప్పటివరకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చలేదన్నారు ప్రజలు కెసిఆర్ ను తిరస్కరించలేదు దొంగ హామీలు నమ్మారు కావున ఆరు గ్యారంటీలు అమలు చేయలేని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ దేనని డిసెంబర్ 9 రుణ మాఫీ అమలు చేస్తామన్నారు ఇప్పుడు ఆగస్టు అంటున్నారు మాయ మాటలు చెప్పి ఓట్ల కోసమే తప్పుడు హామీలు ఇస్తున్నారని ఎక్కడికీ వెళ్తే అక్కడి దేవుడి సాక్షిగా అంటూ దొంగా హామీలు ఇస్తున్న అన్నారు పార్ల మెట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బీజేపీ లకు మంచి గుణపాఠం చెప్పాలనీ కోరారు ఎంపి నిధులతో అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు కేంద్రం పై వొత్తిడి తెచ్చి నిధులు సాధిస్తామన్నారు అరవింద్ రేవంత్ ఇద్దరు మాటలు తుపాకి రాముడి లెక్క ఉన్నాయన్నారు కెసిఆర్ సాధించిన రాష్ట్రంలో దొంగలు పడ్డారు మా ఇంటి దేవుడి రాజేశ్వర స్వామి సాక్షిగా అభివృద్ధి చేస్తానన్నారు బిఅర్ఎస్ పార్టీ మోసం చేసే పార్టీ కాదు ప్రజల బాగోగులు చూసే పార్టీ అన్నారు ఒక్క సారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత చెరువులు జల కళ సంతరించుకున్నాయనీ కోణాపూర్ మడేలేశ్వర ఆలయం వద్ద నేడు చెరువుల్లో నీళ్ళు లేక చేపలు చనిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు అన్ని కుల వృత్తులు కుల సంఘాల అభివృద్ధి కి కెసిఆర్ కృషి చేశారన్నారు కాంగ్రెస్ వచ్చింది కరువు తెచ్చిందనీ కోనాపూర్ పెంబట్ల బ్రిడ్జికి నిదులు మంజూరు చేయాలని నేడు రాష్ట్రంలో వ్యవసాయం పండగలా మారింది కానీ కాంగ్రెస్ అనాలోచిత నిర్ణయాల వల్ల మళ్ళీ కరువు వచ్చే పరిస్థితి వచ్చిందన్నారు ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ మూడు వేరు వేరు చోట్ల పోటీ చేసిన అతి కొద్ది మందిలో బాజీ రెడ్డి ఒకరనీ కెసిఆర్ గనిలబెట్టిన బాజీ రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలనీ కోరారు తన హయంలో సబ్ స్టేషన్ ఏర్పాటు చేశామని గుర్తు చేశారు జడ్పీ చైర్పర్సన్ దావ వసంత మాట్లాడుతూ రాముని పేరు చెప్పు ఓట్లు అడిగే పరిస్థితి బిజెపి దని కల్వకుంట్ల కవిత ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ కృషితో 80 లక్షల నిదులు మంజూరు చేశారన్నారు మంచి నాయకుడు బిసి బిడ్డ బాజీ రెడ్డి అనీ అభివృద్ధి నీ చూసి ఓట్లు వేయాలని కోరుతున్నానన్నారు ఈ కార్యక్రమంలో బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ఎమ్మెల్సీ ఎల్ రమణ జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంత సురేష్ మాజీ మంత్రి రాజేశం గౌడ్ మాజీ మార్కెపేడ్ చైర్మన్ లోక బాపురెడ్డి మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి మండల గ్రామ నాయకులు రైతులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# అకాల వర్షం.. రైతన్నకు అపార నష్టం

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ వుదయం ప్రతినిధి: డోర్నకల్ రోజులాగే భానుడు బగ్గుమన్నాడు.జనం ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరయ్యారు.అంతలోనే ఒక్కసారిగా ఆకాశం మేఘవృతమైంది.ఈదురు గాలులతో ప్రారంభమైన వాన బీభత్సం సృష్టించింది.మండల వ్యాప్తంగా గంటపాటు కురిసిన అకాల వర్షం రైతులకు,కోళ్ల ఫారం నిర్వాహకులకు అపార నష్టాన్ని మిగిల్చింది. ఆరుగాలం శ్రమించి సాగుచేసిన పంట వడగండ్ల వాన దాటికి కళ్లెదుటే నేల వాలితే రైతు గుండె చేరువైంది.మరికొద్ది రోజుల్లో పంట చేతికొచ్చే సమయంలో వడగండ్లతో కడగండ్ల మిగిలాయి. అందనాలపాడు,మన్నెగూడెం,బొడ్రాయి తండా, సంకీస,చిలుకోడు,గొల్లచర్ల,ములకలపల్లి,తోడేళ్లగూడెం,వెన్నారం,అమ్మపాలెం గ్రామాల్లో మామిడి,వరి, జొన్న పంట అన్నదాతలు నష్టపోయారు.అలాగే మన్నెగూడెం గ్రామ శివారులో తేజవత్ నెహ్రూ, పంజాల ఉమారాణి ల రెండు కోళ్ల పామ్ లు పూర్తిగా నేలమట్టమయ్యాయి.దాదాపు 2,000 కోళ్లు మృత్యువాత పడ్డట్లు తెలిపారు.సిరోలు ఆర్ఐ యాకూబ్ పాషా కోళ్ల ఫామ్ లు పరిశీలించి వివరాల సేకరించారు.సుమారు 16 లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోయారు.

# చరిత్రను తిరగరాద్దాం .. చంద్రగిరి రూపురేఖలు మారుద్దాం.

- కోటపై పసుపు జెండా రెపరెపలు చూద్దాం.
- టీడీపీ యువనేత పులివర్తి వినీల్.



తిరుపతి జిల్లా, చంద్రగిరి, ఏప్రిల్ 22(వుదయం ప్రతినిధి) రాష్ట్రంలో వైసీపీ సాగిస్తున్న రాక్షస పాలనను అంతమొందించి, చంద్రగిరిలో 20 ఏళ్ల చరిత్ర తిరగరాసి, చంద్రగిరి రూపురేఖలు మార్చుకుందామని చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నారు. సోమవారం తిరుపతి రూరల్ మండలం, ఒటేరు పంచాయితీలో "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని", "బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినీల్ కు టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను గురించి వివరించారు. మిని మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను విశదీకరించారు.

## 20 ఏళ్ల చరిత్ర తిరగరాద్దాం!.

ఎన్నికలు ఎప్పుడు వస్తాయా.. సైకిల్ గుర్తుకు ఎప్పుడు ఓటు వేద్దామా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని పులివర్తి వినీల్ తెలిపారు. చంద్రగిరి కోటపై పసుపు జెండా ఎగిరి 20 ఏళ్లు అవుతుందని ఈసారి చరిత్ర తిరగరాయపోతున్నామని ఆయన స్పష్టం చేశారు. టీడీపీ కార్యకర్తల పై దాడులు, దౌర్జన్యాలు, కేసులు పెడుతున్నా చెక్కు చెదరని ఆత్మవిశ్వాసంతో పులివర్తి నాని వెంట నడుస్తున్నారని వారి కష్టానికి తగిన న్యాయం చేస్తామని అన్నారు.

## కోటపై పసుపు జెండా రెపరెపలు చూద్దాం.

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గం చంద్రగిరిలో అనుకూల పవనాలు వీస్తున్నాయని కోటపై పసుపు జెండా రెపరెపలు చూడబోతున్నామని పులివర్తి వినీల్ చెప్పారు. రెండు సార్లు వరుసగా ఎమ్మెల్యే గా గెలిచిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను, తన కుటుంబ సభ్యులు తప్ప పార్టీ జెండా భుజానికెత్తుకొన్న ఇతర నాయకులు యోగక్షేమాలు కూడా విస్మరించారని పేర్కొన్నారు. ఒక్క తెలుగుదేశం పార్టీలోనే ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ఒక్క అవకాశం నా తండ్రి పులివర్తి నానికి ఇవ్వాలని ఆయన కోరారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు





కాసిపేట ఏప్రిల్ 22 (వుదయం విలేకరి): కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కేపల్లి గ్రామంలో సోమవారం 5 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని దేవాపూర్ ఎస్సై ఆంజనేయులు తెలిపారు అన్ని గ్రామాలలో దాతల సహాయం ద్వారా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాలు అరికట్టడంలో పోలీసులకు ప్రజలు సహకరించాలి అని సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల గ్రామీణ ప్రాంతాలలో నేరాలను అదుపు చేసేందుకు దొంగతనాల ను నివారించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి అని ప్రజలకు సీసీ కెమెరాలు ద్వారా ఎంతో రక్షణ కల్పించవచ్చు అని అందుకని గ్రామలలో సీసీ కెమెరా లు ఏర్పాటు చేసుకోవలనీ. వీటి ఏర్పాటు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నేరాలను నివారించే అవకాశం ఏర్పడుతుంది ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని సైబర్ నేరాలను దొంగతనాలను ఇతర నేరాలను అదుపు చేసుకోవాలని దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు కోరారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన..

## యువ నేత రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ ధనసరి సూర్య



మంగపేట ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి): సోమవారంరోజు మంగపేట మండల బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ అధ్యక్షులు సున్నమానంద్ పెద్ద కుమారుడు ప్రభాకర్ %డ% సునీత ల వివాహానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క కుమారులు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ మహబూబాబాద్ పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ యువనేత దనసరి సూర్య

ఈ కార్యక్రమంలో... జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ మంగపేట మండల పార్లమెంట్ ఇంచార్జ్ పూజారి సురేందర్ బాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంగపేట మండల పార్లమెంట్ ఇంచార్జ్ ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా హ్యూమన్ రైట్స్ ఆర్టిఐ చైర్మన్ కన్నాయిగూడెం మండల పార్లమెంట్ ఇంచార్జ్ బండా జగన్మోహన్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఇస్సర్ ఖాన్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, కొంకటి సాంబశివరావు, ఏటూరు నాగారం సొసైటీ వైస్ చైర్మన్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, యూత్ మండల ప్రధాన కార్యదర్శి బాడిషా ఆదినారాయణ, నరసింహ సాగర్ గ్రామ అధ్యక్షులు తాతినేని హరికృష్ణ, బొచ్చు వెంకన్న, కొమరం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.